# సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి



యైటింక్లయిన్ కాలనీ : బీఆర్ఎస్ కండువా కప్పుతున్న విజయారెడ్డి

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 31 : ఆడ బిడ్డలకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ మహిళలలు బాసటగా నిలిచి కారు గుర్తుకు ఓటేసేలా ప్రజలను చైతన్యపరుచాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి కోరారు. మంగళవారం పట్టణములోని రాణిరుద్రమదేవీ చౌక్ ఏరియాలోని 40మంది మహిళలలు డివిజన్ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఆమె మహిళలలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సమైక్య పాలకులు మహిళల కష్ట సుఖాలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలకు ఇంటికి పెద్ద దిక్కుగా మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. కేసీఆర్‌కు అండగా ఉండి కారు గుర్తుకు ఓటేసి గెలిపించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు విజయచంద్రశేఖర్,మహిళలు సంధ్యారాణి, ప్రణతీ, శ్రీలక్ష్మి, జ్యోతి, వినోద, రమాదేవీ, అరవింద, సుజాత, ప్రగతి,రాణి, సాయిలత, రమ్య, భారతి, పద్మ, వాణీ, తిరుమల, క్రాంతి, శారద, ధనలక్ష్మి, పుష్ప, వనిత, స్వప్న, సుధలు పాల్గొన్నారు.

**'కోరుకంటి'కే మా మద్దతు...**

కోల్‌సిటీ, అక్టోబర్ 31: రామగుండం నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కే తమ సంపూర్ణ మద్దతు అని మంగళవారం స్థానిక తెలంగాణ మాదిగ హక్కుల దండోర, మాదిగ ఉప కులాలు ప్రకటించాయి. ఈమేరకు రామగుండం నగర పాలక సంస్థ పరిధి విద్యానగర్‌లో మంగళవారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు మద్దతుగా గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి వివరించారు. మాదిగ హక్కుల దండోర జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కుమ్మరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో దండోరా నాయకులు కుడుదల వెంకటేష్, లక్ష్మీనారాయణ, లింగయ్య, కొండయ్య, కల్వాల లక్ష్మయ్య, కన్నం ఓదెలు, నాయిని సాగర్, కనకమ్మ, సుగుణ, మాలతి, దుర్గం లక్ష్మి, రావుల విజయ, మధునమ్మ తదితరులున్నారు.



కోల్‌సిటీ : విద్యానగర్‌లో ప్రచారం చేస్తున్న టీఎంహెచ్‌డీ నాయకులు, మహిళలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# అందుబాటులో ఉంటున్న.. ఆదరించండి

పాలకుర్తి, అక్టోబర్31: పాలకుర్తి మండలం గుడిపల్లి, జయ్యారం, పుట్నూర్ గ్రామాల్లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే కోరుకంటిచందర్ ముమ్మరంగా ప్రచారం చేశారు. గ్రామల్లో నిర్వహించిన సభల్లో రైతులు, మహిళలు, వృద్ధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తున్నానని, ఎన్నికల సమయంలో వచ్చే పారాచూట్ లీడర్లను నమ్మకుండా ఇంటిపార్టీ, తెలంగాణ తెచ్చిన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో గడిచిన పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. మహిళలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఎర్రంస్వామి, ఫ్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్, ఎఎంసి చైర్మన్ అల్లంరాజయ్య, సర్పంచ్‌లు పున్నంశారదసాగర్, కొప్పుపుష్పలతరాజేశం, చింతికింది నర్సమ్మసత్యనారాయణ, ఉపసర్పంచ్ గొల్లపల్లి విష్ణుగౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు ఇంజపూరి నవీన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులతో ముచ్చటిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# పారిశుధ్య కార్మికులను గుర్తించింది కేసీఆరే

కోల్‌సిటీ, అక్టోబర్ 31: తెలంగాణ ప్రభుత్వం రాకముందు పారిశుధ్య కార్మికులుగా వెట్టి చాకిరి చేయలేదా..? అప్పటికి ఇప్పటికీ మీలో తేడా లేదా..? కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక పారిశుధ్య కార్మికుల జీవితాలు మెరగుపడలేదా..? ఒక్కసారి మీరే ఆలోచన చేయాలంటూ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు నీరటి శ్రీనివాస్ సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులు మంగళవారం ఉదయం విధులకు హాజరు కాగా, వారిని కలిసి చర్చించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి రామగుండం మున్సిపాలిటీలో పని చేసినప్పుడు, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కార్పొరేషన్‌లో పని చేస్తున్న మిమ్మల్ని గౌరవించి మీ ఆత్మగౌరవం నిలబెట్టింది ఎవరో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ మళ్లీ వస్తేనే అందరికీ భవిష్యత్ ఉంటుందనీ, ఆ దిశగా ఆలోచించే గొప్ప మేనిఫెస్టోకు రూపకల్పన చేశారన్నారు. ఈ ఎన్నికల్లో పారిశుధ్య కార్మికులంతా గంపగుత్తగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మళ్లీ చందర్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఆయన వెంట 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఐ.సత్యం తదితరులున్నారు.

# పోలింగ్ సామగ్రి తరలింపునకు దారి ఏర్పాటు

జ్యోతినగర్, అక్టోబర్ 31: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల పోలింగ్ సామగ్రిని తరలించేందుకు వాహనాల రాకపోకలకు మంగళవారం ప్రత్యేక దారి ఏర్పాటు చేశారు. ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న పోలింగ్ ప్రకియలో భాగంగా స్కూల్ మైదానంకు ఉన్న చుట్టు ప్రహరిగోడను జేసీపీ సాయంతో కూల్చివేసి రోడ్డు రహదారిని ఏర్పాటు చేశారు. పోలింగ్ ఈవీఎంలు, వీవీ ఫ్యాడ్‌లు, పోలింగ్ బాక్స్‌లను ఈ రోడ్డు మార్గం నుంచి పోలింగ్ వాహనాల రాకపోకల వినియోగం జరుగనుంది.

# జీడీకే-1 సీఎస్పీలో రక్షణ కమిటీ పర్యవేక్షణ

గోదావరిఖని, అక్టోబర్ 31: 54వ వార్షిక భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళవారం జీడీకే-1 సీఎస్పీలో రక్షణ కమిటీ పర్యవేక్షించింది. సీఎస్పీ ప్లాంట్‌లోని వివిధ పని స్థలాలను పరిశీలించారు. పలువురు ఉద్యోగులకు పని స్థలాల్లో ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ప్లాంట్‌లోని వివిధ విభాగాలను సందర్శించి లైటింగ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు , ఏజెంట్ ఎస్.వి రామమూర్తి, రక్షణ కమిటీ కన్వీనర్ డీవీఎస్ సూర్యనారాయణ, రాజు, నరేంద్ర కుమార్, రమేశ్‌బాబు, శ్రీనివాస్, ఆంజనేయ ప్రసాద్, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, నరేందర్, హరీశ్‌కుమార్, శ్రీనివాస్, రాజేందర్, రఘుపతి, వేణు, శ్రవణ్‌కుమార్, పుట్ట రమేశ్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో 8,447.47 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి

జ్యోతినగర్, అక్టోబర్ 31: 2600మెగావాట్ల రామగుండం ఎన్టీపీసీ నిర్ధేశించిన వార్షిక లక్ష్యాన్ని అధిగమిస్తూ ముందుకు సాగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గడిచిన ఏడు నెలలు అక్టోబర్ నాటికి 8,447.47 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరిగింది. 8,400 మిలియన్ యూనిట్ల టార్గెట్‌లో ఆధనంగా 47.47 మిలియన్ యూనిట్ల విద్యుత్ నమోదు అయింది. 73.56శాతం పీఎల్ఎఫ్ టార్గెట్‌లో 73.98శాతంకు పీఎల్ఎఫ్ పెరిగింది.

# బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధిగా తాజ్

గోదావరిఖని, అక్టోబర్ 31: బీఆర్ఎస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ మైనారిటీ సెల్ యువజన విభాగం అధికార ప్రతినిధిగా పెట్యాల తాజ్‌ను ఎమ్మెల్యే నియమించారు. రామగుండం నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. ఈమేరకు పార్టీ కార్యాలయంలో నియామక పత్రంను అందజేశారు.

## కళాజాత బృందంతో అవగాహన

కోల్‌సిటీ/జ్యోతినగర్, అక్టోబర్ 31: ఓటు హక్కుపై ప్రజ లను చైతన్యపరిచేందుకు మంగళవారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ పాఠశాల ఆవరణం లో ఓటరు చైతన్యరథం, కళజాత బృందంతో అవగాహన ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు నమోదు పై పాటల పాడుతూ అవగాహన కల్పించారు. అనంతరం గోదావరిఖనిలోని ద్వారకనగర్, తిలక్‌నగర్, రమేశ్‌నగర్, విఠల్‌నగర్ యైటింక్లయిన్‌కాలనీలో మెప్మా మహిళా సమాఖ్యతో ఓటరు అవగాహనపై సమావేశాలు జరిగాయి. ఇక్కడ స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూప, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు దయ నర్సింగ్, ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, బుర్ర శంకర్‌గౌడ్, సానకొండ రవీందర్, జిన్న రమ, జక్కుల స్వప్న, ఉప్పు స్పందన, తదితరులు ఉన్నారు.

## బ్యాంకర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష

జ్యోతినగర్, అక్టోబర్ 31: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్టీపీసీ టీటీఎస్‌లో ఏర్పాటు చేసిన రామగుండం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్, అరుణశ్రీ బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రతి రోజు నివేదిక సమర్పించాలని కోరారు. అనుమానాస్పద, హవాలా లావాదేవీలపై నిఘా ఉంచాలన్నారు. అధికారులు తిరుపతి, శైలజ, నియోజకవర్గంలోని అన్ని శాఖల బ్యాంకు అధికారులు ఉన్నారు.అంతకుముందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ఓ కార్యాలయంలో కొనసాగుతున్న ఎన్నికల పోలింగ్ పక్రియను పర్యవేక్షించారు. ఓటరు హెల్ప్‌లైన్ గది, ఎన్నికల విభాగాల అధికారుల చాంబర్‌లు, సమావేశ మందిరం, ఇతర ఏర్పాట్లను పరిశీలన చేశారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

## రాష్ట్రీయ ఏక్తా దివస్

కోల్‌సిటీ, అక్టోబర్ 31: రాష్ట్రీయ ఏక్‌తా దివస్ పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ సమైక్యత, సమగ్రత పరిక్షణకు తనవంతు సహకారం అందిస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఎస్ఈ చిన్నారావు, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వరరావు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ రాజేశ్వరరావు, సూపరింటెండెంట్ మనోహర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎన్టీపీసీలో**

జ్యోతినగర్, అక్టోబర్ 31: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఎన్టీపీసీ యాజమాన్యం ఎన్టీపీసీలో ఏక్తా దివస్ (నేషనల్ యూనిటీ డే)ను నిర్వహించారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో యూనిట్ ఫర్ ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజన్ పాండు జాతీయ ఐక్యత సమగ్రతకు పాటు పడుతామని ఉద్యోగులతో రాష్ట్రీయ ఎక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రాజెక్టు జీఎంలు, ఉన్న తాధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఉన్నారు.

**బీ థర్మల్ ప్లాంటులో...**

రామగుండంలోని బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో నేషనల్ యూనిట్‌డేను యాజమాన్యం ఘనంగా చేపట్టింది. విద్యుత్ కేంద్రంలోని సెంట్రల్ కార్యాలయంలో ఉద్యోగులతో జాతీయ ఐక్యత సమగ్రతపై రాష్ట్రీయ ఎక్తా దివాస్ ప్రతిజ్ఞ జరిగింది. ఇక్కడ బీ థర్మల్ విద్యుత్ కేంద్రం డీఈ శంకరయ్య, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది ఉన్నారు.